
ప్రజాశక్తి
మంగళవారం 28 అక్టోబర్ 2025





ఎరువుల దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం లోని శ్రీ ధనలక్ష్మి ఎంటర్ప్రైజెస్ ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.డి ఏ పి తదితర ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు రశీదులు ఇవ్వడం లేదని గమనించి 6.2 లక్షల విలువ గల ఎరువుల అమ్మకాలు నిలిపివేయాలంటూ నోటీసు జారీ చేశారు. ఈ తనిఖీలు కొనసాగు తాయని తెలిపారు. రైతులకు రసీదులు ఇవ్వకపోయినా,అధిక ధరలకు విక్రయాలు జరిపిన ఇలాంటి చట్టపరమైన చర్యలను తీసుకుం టామని హెచ్చరించారు.



ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

'మొంథా' భయం..!

- నేడు తీరం దాటనున్న తుపాన్
- జిల్లా వ్యాపితంగా వర్షాలు
- నేడూ విద్యా సంస్థలకు సెలవు
- పలు రైళ్లు రద్దు
- 144 రిలీఫ్ కేంద్రాలు ఏర్పాటు
- రెండు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు
- 'పెన్నాకు తగ్గిన నీటి ఉధృతి
- సిఎం, ప్రత్యేక అధికారి సమీక్ష

"మొంథా" తుపాన్ నేపథ్యంలో సిఎం చంద్రబాబునాయుడు మంత్రి, కలెక్టర్, ఎస్‌పిలకు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి జిల్లా వ్యాపితంగా ఓ మోస్తరు వర్షం కురిసింది. తుపాన్‌కు ముందు నిశ్శబ్దంలా ఆకాశం మేఘావృతమైంది. సముద్రం అల్లకల్లోలంగా కనిపించింది. నేడు కాకినాడ వద్ద తుపాన్ తీరం దాటుతోందని విశాఖపట్నం వాతావరణ శాఖ హెచ్చరించింది. రైల్వేశాఖ 100 రైళ్లను రద్దు చేసింది. ఇందులో నెల్లూరు మీదుగా వెళ్లే చెన్నయ్, బెంగుళూరు, కేరళ, ఢిల్లీ, హైదరాబాద్ వెళ్లే రైళ్లు ఉన్నాయి. ప్రజలు ఇబ్బంది పడకుండా 15 మొబైల్ కూరగాయల వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నేడు జిల్లాలోని విద్యా సంస్థలకు కలెక్టర్ హిమాన్షు శుక్లా సెలవు ప్రకటించారు.ఈ నేపథ్యంలో 144 రిలీఫ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. భోజనం, నీరు, ఇతర ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ ఎప్పటికప్పుడు జిల్లా అధికారులతో మాట్లాడుతున్నారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. పెన్నాకు వరద ఉధృతి తగ్గింది. రెండు గేట్ల ద్వార 33 వేల క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు. .

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

బంగాళాఖాతంలో మొంథా తుపాన్ సముద్రంలో కేంద్రీకృతమైంది. తుపాన్ ప్రభావం కనిపిస్తోంది. సోమవారం ఉదయం నుంచి జిల్లా వ్యాపితంగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం చెన్నయ్, కాకినాడ, విశాఖపట్నంకు సుమారు 520 నుంచి 600 కిలో మీటర్ల దూరంలో సముద్రంలో ఉంది. మంగళవారం ఉదయం తీరం దాటుతోందని వాతావర్ణశాఖ తెలిపింది. విశాఖపట్నం వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్‌లో 24 గంటలు తుపాన్ సహాయ కేంద్రం ఉండేలా ఏర్పాటు చేశారు. సెల్ టవర్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నయ ఏర్పాటు చేశారు. నెల్లూరు, కందుకూరు, కావలి, ఆత్మకూరు ఆర్‌డిఒ కేంద్రాలు నిత్యం పనిచేసేలా చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తుపాన్ ప్రత్యేక అధికారిగా యువరాజ్‌ను నియమించింది. సోమవారం ఆయన తిక్కన భవన్‌లో కలెక్టర్, ఇతర అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ప్రజలు ఎవరైనా ఇబ్బందుల్లో ఉండి ఫోన్ చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశాలు జారీ చేశారు. 42 సమస్యాత్మక గ్రామాలు, 166 హాబిటేషన్లు గుర్తించారు. తుపాన్ ప్రభావం సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం కల్పించేందుకు 144 రిలీఫ్ సెంటర్లను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మంగళవారం ఉదయం తుపాన్ తీరం దాటనుండడంతో అధికారులు అక్కడ అవసరమైన అన్ని ఏర్పాటు చేశారు.మంచినీరు, భోజనం, వసతులు కల్పిస్తున్నారు. ప్రజలకు అవసరమైతే ఈ రిలీఫ్ కేంద్రాలను ఉపయోగించుకోడానికి ఏర్పాట్లు చేశారు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో 27 ప్రదేశాలు, రైల్వే మార్గాల్లో 16 ప్రదేశాలు వరదలకు లోనయ్యే అవకాశం ఉందని గుర్తించారు. జిల్లాలోని . 377 చౌక దుకాణాలతో రిలీఫ్ సెంటర్లను అనుసంధానించి, అవసరమైన పిడిఎస్ బియ్యం సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. తుపాన్ సమయంలో గర్భిణులు, పాలిచ్చే తల్లులు, వృద్ధులు సురక్షితంగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. . వచ్చే వారం రోజుల్లో ప్రసవ తేదీ ఉన్న 312 మంది గర్భిణులను గుర్తించారు. , తాగునీటి సరఫరా కు ఇబ్బందులు లేకుండా డీటీఆర్‌లు, కండక్టర్స్ లను డీసెంట్రలైజ్డ్ విధానంలో సిద్ధంగా ఉంచారు. 35 సిపిడబ్ల్యుఎస్ పథకాలకు బ్యాకప్ పవర్ ఏర్పాటు చేసినట్లు, 823 ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ పూర్తి చేసి, . తాగునీటి సరఫరాకు 800 ఆర్వో ప్లాంట్లు సిద్ధంగా ఉంచారు. 40 వేల నీటి క్యాన్లు సేకరించి అందుబాటులో ఉంచారు. ప్రతి గ్రామంలో మురుగునీటి నిల్వలు, వ్యాధులు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్, హైపోక్లోరైట్ ద్రావణం, చీపుర్లు అందుబాటులో ఉంచారు. . సోమశిల, కండలేరు ప్రాజెక్టులలో నీటి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోలను రియల్‌టైమ్‌లో మానిటర్ చేస్తున్నారు.బిఎస్‌ఎన్‌ఎల్, జియో, ఎయిర్ టెల్, సంస్థలతో సమావేశం నిర్వహించి, 2100 మొబైల్ టవర్స్‌కు పవర్ బ్యాకప్ ఏర్పాటు చేశారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించారు. నెల్లూరు, కావలిలో ఒక్కొక్క ఒక ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. సెల్ నెట్‌వర్క్ దెబ్బతినకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



అధికారులతో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి యువరాజ్



కాలువను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

పెన్నాకు తగ్గిన వరద ఉధృతి..!

తుపాన్ నేపథ్యంలో ఆదివారం సోమశిల నుంచి నాలుగు గేట్ల ద్వార భారీగా పెన్నాకు వరద నీరు విడుదల చేశారు పై నుంచి ప్రాజెక్టులోకి నీరు తక్కువ రావడంతో అధికారులు రెండు గేట్లు మూసివేశారు. కేవలం రెండు గేట్ల ద్వారనే నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సోమశిల ప్రాజెక్టులో 67.1 టిఎంసిల నీరు నిల్వ ఉంది. పై నుంచి 30 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా, కిందకు 33 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా మంత్రులు, ఎంఎల్‌ఎలు తుపాన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారు. మంత్రి పి. నారాయణ మున్సిపల్ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తుపాన్ జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.



తక్కువ ధరలకు ప్రజలకు కూరగాయల విక్రయం



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఆటో కార్మికులు

ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్‌ను రద్దు చేయాలి

కలెక్టరేట్ వద్ద ఆటో కార్మికులు ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు :వాహనదారులకు నష్టం కలిగించే ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ల(ఎటిసి)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో కార్మికులు నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. సోమవారం వర్షంలోనే ఆటో కార్మికులు విఆర్‌సి సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం అక్కడ ధర్నా చేశారు. జిల్లా ఆటో కార్మిక సంఘం, నగర, రూరల్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి వి.వి ప్రసాద్ సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు రూరల్ అధ్యక్షులు ఎం సుధాకర్ మాట్లాడారు. ముత్తుకూరు మండలం, కప్పలదరువు దగ్గర నిర్మించిన ఎటిఎస్ సెంటర్ వల్ల వాహనదారులు ఫిట్నెస్ సర్టిఫికెట్లు డ్రైవింగ్ లైసెన్సులు కావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనాన్రు. డ్రైవింగ్ లైసెన్సులు ఫిట్నెస్ సర్టిఫికెట్లు ప్రయివేటు సంస్థలకు ఇచ్చిన దాని కారణంగా ఇటీవల బస్సులు యాక్సిడెంట్లు, దగ్ధం కావడం వంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. గతంలో జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్‌టిఎ అధికారులే వాహనాలు తనిఖీ చేసి ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చేవారన్నారు. ఇప్పుడు జిల్లా అంతా కలిపి ఒక సెంటరే పెట్టడం కారణంగా వాహనాలు రిజిస్ట్రేషన్ కావాలంటే వాహనదారులు దాదాపు వారం రోజులు పాటు వెయిట్ చేయాల్సి వస్తుందన్నారు. రవాణా రంగ కార్మికులకు నష్టం కలిగించే ఏ టి ఎస్ సెంటర్లను రద్దుచేసి ఫిట్నెస్ సర్టిఫికెట్లు డ్రైవింగ్ లైసెన్స్ లను ఆర్టిఏ ఆఫీసుల ద్వారానే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్‌ఓకి వినతిపత్రం అందజేశారు. ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కే సురేష్ ఆటో యూనియన్ నగర రూరల్ నాయకులు ఎస్ బాబురావు,ఆర్ రవీంద్ర, పెంచలయ్య, సాంసన్,ప్రేమ్ నివాస్, సురేష్,షేక్ జహీర్, లక్ష్మీపతి, రాజా, వేణు, మోహన్, రవణయ్య ఉన్నారు.

పెరిగిన 'రాళ్లపాడు'నీటి మట్టం

ప్రజాశక్తి - లింగసముద్రం :రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం 19 అడుగులకు చేరింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి నీటి ప్రవాహం ఎక్కువగా రావడంతో ఆదివారం గేట్లు ఎత్తి మన్నేరుకు అధికారులు నీటిని విడుదల చేశారు. 18.5 అడుగుల నీటిమట్టంలో గేట్లను అధికారులు దించి వేశారు.దీంతో ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి కొద్దిపాటి నీటి ప్రవాహం రావడంతో సోమవారం సాయంత్రానికి 19 అడుగులకు చేరింది. ప్రాజెక్టు వద్ద తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నామని ప్రాజెక్టు డి.ఈ వెంకటేశ్వర్లు చెప్పారు. సిబ్బందిని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నామని చెప్పారు.



పూడిక తీత పనులు పరిశీలిస్తున్న కమిషనర్ నందన్

కాలువ పూడిక తీత పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక సండే మార్కెట్ ప్రాంతంలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత పనులను తనిఖీ చేశారు. సండే మార్కెట్ ప్రాంతంలోని దుకాణాల నిర్వాహకులు ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను డ్రైను కాలువలలో వేయడం ద్వారా తరచుగా మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడు తున్నాయని, డ్రైను కాలువలలో వ్యర్థాలు వేయకుండా చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకొని అనంతరం చెత్త తరలింపు వాహనాలకు మాత్రమే అందజేయాలని ఆదేశించారు.

నజీర్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని 6వ వార్డు వైసిపి నాయకుడు ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించిన షేక్ సయ్యద్ నజీర్ కుటుంబాన్ని వైసిపి కందుకూరు నియోజకవర్గాన్ని బుర్రా మధుసూదన్ యాదవ్ సోమవారం పరామర్శించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, నాయకులు తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, దేవరకొండ ఆదిలక్ష్మి,రహీం, తాహిర్, నయీమ్ భాష, అల్లావుద్దీన్, అమీర్, నజీర్ భాష, బక్కమంతుల కోటేశ్వరరావు ఉన్నారు.




నజీర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

రక్తదానం మిన్న

ప్రజాశక్తి-కందుకూరు :ఒంగోలు వెంకటరమణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఒక పేషెంట్ కి అత్యవసరంగా రక్తము అవసరం అని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూపు సభ్యుడు కందుకూరు పట్టణం కోటకట్ట వీధికి చెందిన అనమలమూరి మౌలాలి వెంటనే స్పందించి సోమవారం ఒంగోలులోని నవ్య బ్లడ్ బ్యాంక్ కి వెళ్ళి రక్తదానం చేసారు.అత్యవసర సమయంలో ఆదుకొని రక్తదానం చేసిన మౌలాలికి పేషెంట్ తరపు బంధువులు కతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ రక్తదానం చేసిన మౌలాలి అభినందనీయుడనీ ప్రశంసించారు.

పునరావాస కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి - లింగసముద్రం :మొంథా తుపాన్ హెచ్చరికలు నేపథ్యంలో మండలంలో మూడు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు చెప్పారు. మండలంలోని పెద్దపవని విఆర్ కోట లింగసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీటిని ఏర్పాటు చేశామని చెప్పారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరావస్తు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు ఉండేలా తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు కనపర్తి మాల్యాద్రి, శివకుమార్,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ రాజశేఖర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు, లింగసముద్రం వీఆర్వో మౌనిక పంచాయతీ కార్యదర్శి మాధవ, ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



పునరావాస కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ, ఇతర అధికారులు

ఆర్అండ్‌బి రహదారి అధ్వానం..!



రాళ్లపాడు ఆనకట్ట దగ్గర అధ్వానంగా ఉన్న రహదారి

ప్రజాశక్తి - లింగసముద్రం

వలేటివారిపాలెం నుంచి రాళ్లపాడు ప్రాజెక్టు వరకు ఆర్ అండ్ బి రోడ్డు గుంతల మయంగా మారి అధ్వానంగా తయారైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ గుంతలు పెద్దవిగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం కందుకూరు,కావలి,నెల్లూరు డిపో నుంచి ఆర్టీసీ బస్సులతోపాటు భారీ వాహనాలు, ఇతర వాహనాలు తిరుగుతుంటాయి.. వర్షాలకు ముందు చిన్నవిగా ఉన్న గుంతలు వర్షాలు పడడంతో గుంతలు పెద్దవిగా మారి నీరు నిలిచిపోతోంది. వెంగలాపురం బస్టాండ్ ఎదురుగా, వేముల అంజయ్య కళ్యాణ మండపం దగ్గర రోడ్డు బాగా దెబ్బతిన్నది. వాకమల్ల వారి పాలెం ఆనకట్ట వద్ద కూడా రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.రాళ్లపాడు ప్రాజెక్టు మీద ఉన్న రోడ్డు వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నది రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు రోడ్డు పరిస్థితిని చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు గుంతల మయంగా మార డంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని సం వత్సరాల నుండి వలేటి వారిపాలెం నుండి రాళ్లపాడు ప్రాజెక్టు వరకు రోడ్డు నిర్మించాలని అనేకసార్లు ప్రజలు కోరినప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు. మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో తరచూ గుంతలు ఏర్పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి తక్షణమే రోడ్డును నిర్మించాలని వాహనదారులు, ప్రయాణికులు,ప్రజలు కోరుతున్నారు.

వాహనచోదకులకు అవస్థలు



వెంగళాపురం బస్టాండ్ దగ్గర దెబ్బతిన్న రోడ్డు

'కందుకూరు'ను 'ప్రకాశం'లో విలీనం చేయాలి

కలెక్టర్‌కు 'జెఎసి' వినతి

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అడ్డగోలుగా చేసిన జిల్లాల పునర్విభజనను సరిచేసే కార్యక్రమం లో భాగం గా కొత్త జిల్లాల ఏర్పాటు, కొన్ని నియోజక వర్గాలను జిల్లాల నుండి మార్పులు చేయుటకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో నెల్లూరు కలెక్టర్ హిమాన్షు శుక్లా ను కందుకూరు జెఎసి ఆధ్వర్యంలో సోమవారం కలిశారు. కందుకూరును ప్రకాశం లో కలపాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెఎసి నేతలు మాట్లాడుతూ కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా నెల్లూరు జిల్లాలో కలిపిన కందుకూరు నియోజకవర్గన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడానికి గతం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువగళం పాదయాత్ర కందుకూరు వచ్చిన సమయం లో నారా లోకేష్ హామీ ఇచ్చిన నేపథ్యంలో కందుకూరును ప్రకాశం జిల్లాలో కలిపే సందర్భంలో నేడు ఒక ప్రధాన దిన పత్రికలో నెల్లూరు జిల్లా నాయకులు కందుకూరును నెల్లూరు జిల్లాలో ఉంచే విధంగా ఒత్తిడి తెస్తున్నారని వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయినటు వంటి కందుకూరు ను ప్రకాశం జిల్లాలో ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా కలపాలని జెఎసి నాయకులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కందుకూరు సబ్ కలెక్టర్. కార్యక్రమంలో జెఎసి, తెదేపా, బిజెపి, సిపిఐ, జనసేన పార్టీల నాయకులు బెజవాడ ప్రసాద్, పాలేటి కోటేశ్వరరావు, దామా మల్లేశ్వరరావు, ఘట్టమనేని హరిబాబు, చిలకపాటి మధుబాబు, గోకరాజు మదన్, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, చుండూరి శ్రీను, కొచ్చర్ల శ్రీనివాసులు, ఆనంద్, కొత్తూరి సుధాకర్, ఆత్మకూరి శేఖర్ రాజు,సిపిఐ కందుకూరు పట్టణ కార్యదర్శి బి సురేషే ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కందుకూరు జెఎసి నాయకులు

'మొంథా'ను ఎదుర్కొనేందుకు సిద్ధం

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ :మొంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రతి 4 వార్డులకు ఒక ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చేసి వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకు నేందుకు సిద్ధంగా ఉన్నామని కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు. కార్యాల యంలోని కమిషనర్ చాంబర్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కమిషనర్ మాట్లాడారు. నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలల్లో 14 వరద సహాయక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, వరద ముంపు ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించి అవసరమైన అన్ని వసతులను కేంద్రాలలో కల్పించనున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. హెల్ప్ లైన్ నెంబర్లు 0861-2356777, 0861- 2316777 సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



వార్డుల్లో పర్యటిస్తున్న కమిషనర్ నందన్

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కందుకూరు : మొంథా' తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో కందుకూరు నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. నియోజకవర్గంలోని అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ తుఫాను నేపథ్యంలో ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేం దుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. మొంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ సూచించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగుల

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఆర్‌టిసిలో రిటైర్డ్ అయిన ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాపితంగా అన్ని జిల్లాలలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యాలయాల వద్ద సోమవారం ధర్నా జరిపి వినతిపత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపిచ్చింది. అందులో భాగంగా నెల్లూరులో జోరు వర్షంలో సైతం లెక్కచేయకుండా జిల్లా నలుమూలల నుండి 200 మందికి పైగా రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి మాట్లాడుతూ 2020 సంవత్సరం నుండి లీవెన్ క్యాష్మెంటు 2024 నుండి గ్రాట్యూటీ, సెటిల్మెంట్ శాలరీస్ ఆర్టీసీ మేనేజ్మెంట్ ఇవ్వలేదన్నారు రిటైర్ అయి జీతాల్లేక రావాల్సిన డబ్బులు ఇవ్వక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీస పెన్షన్ రూ.9000 ఇవ్వాలని, సూపర్ లగ్జరీ బస్సులలో ఉచితప్రయాణ సౌకర్యం కల్పించాలని ,ఆర్టీసీ డిస్పెన్సరీలో వైద్య సౌకర్యం కల్పించాలని పిఎఫ్ ప్రధాన కార్యాలయాన్ని విజయవాడకు తరలించాలని అనంతపురం రాజమండ్రి జిల్లాల్లో రిఫరల్ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని, సామాజిక పెన్షన్ రిటైర్డ్ ఉద్యోగులకు ఎలాంటి నిబంధనలు లేకుండా ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి కృష్ణారావు, డి.రమణయ్య పాల్గొని సందేశమిచ్చి మద్దతు ప్రకటించారు.ఆ సంఘ రిటైర్డ్ నాయకులు ఎంఆర్‌రెడ్డి, జి.శంకరయ్య, కె.వి శివాజీ, నంద్యాల రాజశేఖర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు



విద్యుత్ అధికారులు అప్రమత్తం

ప్రజాశక్తి-నెల్లూరు :మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో, ప్రజల భద్రత కోసం నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగింపునకు దష్ట్యా, ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపిఎస్‌పిడిసిఎల్) సీఎండీ జిల్లాకు ఇన్‌ఛార్జి అధికారిగా సిజిఎం జె. రమణా దేవి నియమించారు. అధికారుల ఆదేశాల మేరకు తిరుపతి నుంచి నగరానికి చేరుకున్న సిజిఎం జిల్లా ఇన్‌ఛార్జి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆమె నగరంలోని జిజిహెచ్‌ని సందర్శించారు. అక్కడ సూపరింటెండెంట్ సిబ్బందితో సమావేశమై, తుఫాన్ సమయంలో ఆసుపత్రికి నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగింపునకు చర్యలు చేపట్టాలని సూచించారు. నోడల్ ఆఫీసర్ బీ. జగదీష్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం, నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమశేఖర్ రెడ్డి, కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరంధామయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, కిరణ్ ఉన్నారు.

ఎఐఐ రాష్ట్ర కోశాధికారిగా శివయ్య

ప్రజాశక్తి కందుకూరు : ఎల్ఐసి ఎజెంట్ల యూనియన్ (సిఐటియు)రాష్ట్ర కోశాధికారిగా బెజవాడ శివయ్యను ఎన్నుకున్నారు .ఆదివారం ఏలూరులో జరిగిన రాష్ట్ర ఆరో మహాసభల్లో కందుకూరు చెందిన సీనియర్ ఏజెంట్ బెజవాడ శివయ్యను ఎన్నుకున్నారు. గతంలో శివయ్య నెల్లూరు డివిజన్ కోశాధికారిగా, అధ్యక్షులు,గా అనేక పదవులు చేపట్టారు.ప్రస్తుతం కోశాధికారిగా ఎన్నుకోవడం పట్ల నెల్లూరు డివిజన్ కోశాధికారి సీఎం కొండయ్య, కందుకూరు బ్రాంచ్ నాయకులు ఎం మల్లికార్జున రెడ్డి ,బి మధుసూదనరావు , సి హెచ్ పిచ్చయ్య, సిహెచ్ సుబ్బారావు ,కనిగిరి బ్రాంచ్ నాయకులు వికె రావు ,పి తిరుపతయ్య ,ఎ రాజశేఖర్ రెడ్డి, కైపు వెంకటేశ్వరరెడ్డి,పశ్యావుల వెంకట నారాయణ, కె అనూక్, మహేష్ , తదితరులు అభినందనలు తెలిపారు.



శివయ్య

నిరంతర పర్యవేక్షణలో ఆర్‌డిఒ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మొంథా తుపాన్ నేపథ్యంలో ఆత్మకూరు డివిజన్లోని పలు మండలాలలో పరిస్థితిని ఆత్మకూరు ఆర్‌డిఒ భూమిరెడ్డి పావని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సోమశిల జలాశయం నుండి నీటి విడుదల నేపథ్యంలో డివిజన్ పరిధిలోని నదీ పరివాహక గ్రామాలను పరిస్థితిని స్వయంగా వెళ్లి పరిశీలిస్తున్నారు. రెవెన్యూ పోలీస్ ఇతర శాఖల అధికారులతో కలిసి ఆర్‌డిఒ అన్ని గ్రామాలను పరివేక్షిస్తున్నారు. పెన్నా నదికి ఆనుకొని ఉండే బండారుపల్లి గ్రామాన్ని సోమవారం ఆర్‌డిఒ, ఆత్మకూరు తహశీల్దార్ పద్మజాకుమారి, ఎస్ఐ జిలాని ఇతర సిబ్బందితో కలిసి గ్రామాన్ని సందర్శించి పెన్నానది ప్రాంతాన్ని పరిశీలించారు. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా గ్రామంలో ముందస్తుగా బియ్యం ఇతర సరుకులను పంపిణీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడుతూ ఇక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడితే పునరావాస కేంద్రాలకు రావాలని సూచించారు. గ్రామంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని ఎప్పటికప్పుడు పరివేక్షణ చేయవలసిందిగా సూచించారు. ఆర్‌డిఒ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు ఎటువంటి ఇబ్బంది పరిస్థితులు ఏర్పడ్డ వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9100948215కు సమాచారం ఇవ్వాల్సిందిగా ప్రజలకు సూచించారు.

తుపాన్ అప్రమత్తతపై సమీక్ష

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రమణయ్య మొంథా తుపాన్‌పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరుగకుండా పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది ముందుస్తు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆదేశించారు. విద్యుత్ మంచినీరు వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. అవసరమైతే బాధితులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, వంకలు దగ్గరకు వెళ్లరాదని సూచించారు. తుపాన్ ప్రభావం వల్ల గ్రామాల్లో కలిగే నష్ట నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి : బిసి ఐక్యత భవన్ ప్రథమ వార్షికోత్సవంను, బిసిలు తోపాటు, బడుగు బలహీన, మైనారిటీ వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకరరావు, గౌరవాధ్యక్షులు ఉరిటి గోవిందు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయుడు పరిశుద్ధ రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కోడింగారి శ్రీనులు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని రైల్వేరోడ్డులోని "జర్నలిస్టు క్లబ్"లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు ట్రంకు రోడ్డులోని హీరో షోరూం పక్కన ఈడెన్ ఫంక్షన్ హాల్‌లో బిసి ఐక్యత భవన్ ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, మాజీ ఎంఎల్‌సి బీదాటి రాధయ్య, జెడ్‌పి మాజీచైర్మన్ పి.చెంచలబాబుయాదవ్, మరికొంతమంది బిసి ప్రముఖ నేతలు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బిసి నేతలతో పాటు బిసి సోదరులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, మైనారిటీ సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నూతన కమిటీలను కూడా ఎన్నుకోవటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బిసి ఐక్యతా భవన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిన్నివర ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

రైతులు జాగ్రత్తలు వహించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : మొంథా తుపాను ప్రభావంతో మంగళవారం భారీ వర్షాలు, బుధవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జి.లలితా శివజ్యోతి సూచించారు. ఉరుములు, మెరుపులు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున పక్వ దశలో ఉన్న కూరగాయలు, ఉద్యాన పంటలను తక్షణమే కోయాలని, అరటి వంటి తోటల్లో మొక్కలకు సరైన ఊతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున పశువులు, మేకలను సురక్షిత ప్రదేశాల్లో ఉంచి మేత అందించాలన్నారు. రైతులు పంటల పరిస్థితిని రోజువారీగా గమనించి, వాతావరణ శాఖ మరియు వ్యవసాయ శాఖ ఇచ్చే తాజా సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు.

ప్రధాన నీటికోన కాలువ శుభ్రం



ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి పట్టణ ప్రజల ప్రధాన నీటికోన కాలువను పంచాయతీ కార్యదర్శి కరిముల్లా శుభ్రం చేయడంపై పట్టణ ప్రజలు గ్రామ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ ముత్తుజా హుస్సేన్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని గ్రామ ప్రజల ప్రధాన నీటి వనరు అయిన కోన కాలువలో పెద్ద చెట్టు అడ్డుపడి నీటి ఇబ్బందులని తెలిసిన ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలో భాగంగా సర్పంచ్, ఉప సర్పంచ్ ఆదేశాలతో కాలువపై అడ్డుపడి పెద్ద చెట్టును తొలగించి ప్రజలకు ఎలాంటి నీటి సమస్య లేకుండా చేశారు. దాంతో గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

వాగులో గుర్రపుడెక్క తొలగింపు

ప్రజాశక్తి-సంగం : మండల పరిధిలోని బీరాపేరు వాగులో అధికారులు గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. పలువురు రైతులు బీరాపేరు వాగులో గుర్రపు డెక్క వల్ల వరద నీరు వెనక్కి వస్తున్నాయని మంత్రి ఆనంకు చెప్పడంతో వెంటనే స్పందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వాగులో గుర్రపు డెక్కను తొలగించాలని అధికారులను ఆదేశించారు. సీఐ వేమారెడ్డి బీరాపేరు వాగు వద్దనే ఉండి గుర్రపు డెక్కను ప్రొక్లైన్ సహాయంతో తొలగిస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. బీరాపేరు వాగును ఇరిగేషన్ ఎస్ఇ దేశాయ్ నాయక్ సందర్శించారు. వాగులో జరుగుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను ఆయన పరిశీలించారు. వాగులో గుర్రపు డెక్క తొలగింపునకు చర్యలు తీసుకున్నందుకు రైతులు మంత్రి ఆనంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డిఇ పెంచలయ్య, ఎఇ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని మురగళ్ల, కనుపూరుపల్లి గ్రామాల్లో సోమవారం మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తున్న వైసిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి అధ్యక్షుల వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కనుపూరుపల్లి సర్పంచ్ రాచగొర్ల ఆదిలక్ష్మయ్య, వైసిపి నాయకులు శంకరయ్య, మురగళ్ల సర్పంచ్ పువ్వాడి సరిత, నాయకులు శ్రీనివాసులునాయుడు, రూరల్ నాయకులు బొర్ర గిరి నాయుడు, చంద్ర హజారత్ నాయుడు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహంలో పరిశీలన

ప్రజాశక్తి-ముత్తుకూరు : మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో సోమవారం మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ సందర్శించారు. తుపాను ప్రభావం నేపథ్యంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచన మేరకు పరిశీలించారు. ఐదు నుంచి ఎనిమిది తరగతి వరకు ఉన్నటువంటి బాలికల వసతి గృహం వర్షానికి అక్కడక్కడ ఉరుస్తూ ఉండడాన్ని టిడిపి అధ్యక్షుడు గమనించి అధ్యాపకులతో మాట్లాడారు. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఆదాని ఫౌండేషన్ యాజమాన్యం మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి ఉండాలని ప్రిన్సిపాల్ సమాధానం చెప్పారు. ఆయన వెంట స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, తదితరులున్నారు.

మొంథా తుపాన్‌తో జాగ్రత్త

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ముంచుకొస్తున్న మొంథాతుపాన్ విషయంలో ప్రజలు తగిన ఉండాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన మండలంలోని పేదూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో పేదూరులో 30 ఎకరాల మెరకల లోతు నీళ్లలో తిరిగే వారమని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆయా తిగా, గ్రామ ప్రధాన రహదారి మొత్తం సిమెంటు రోడ్లతో నిర్మాణం చేసి శాశ్వత పరిష్కారం చూపించినట్లు పేర్కొన్నారు. తుఫాను ప్రభావంతో అధిక వర్షాలు పడితే జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, దీక్షపల్లి సర్పంచ్ కుమార్ రెడ్డి, మండల వెంకట శేషయ్య, వైసిపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎటిఎస్ సెంటర్లు రద్దు చేయాలి



బుచ్చిలో..



ముత్తుకూరులో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం
రవాణా వాహనాలపై అధిక భారాలు మోపే ఎటిఎస్ సెంటర్లను రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలను మల్లికార్జున డిమాండ్ చేశారు. ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సిఐటియు కార్యాలయం వద్ద నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ఆటో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా వాహనాల ఫిట్ సర్టిఫికెట్లను మంజూరు ఆర్‌టిఒ అధికారులు నుండి కాకుండా ప్రయివేటు ఏజెన్సీకి అప్పగించడం రవాణా వాహనాలపై అధిక, ఆర్థిక భారం అన్నారు. ఎటిఎస్ సెంటర్లో వాహనం స్కానింగ్ చేస్తారని ఏ చిన్న తప్పిదం ఉన్న అదే రిజక్ట్ చేస్తుందని మరల వాహనదారుడు స్లాట్ బుక్ చేసుకుని ఫీజు అదనంగా కట్టాల్సి వస్తుందన్నారు. ఇబ్బందులను ఆసరా చేసుకుని బ్రోకర్లు ఏర్పడ్డారని వీరు వాహనదారుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. అయినటు ఆర్థికభారం పెరుగుతుందని ప్రభుత్వం తక్షణమే ఈ ఎ టి ఎస్ సెంటర్ ను రద్దుచేసి పాత పద్ధతిలో ఆర్టిఏ అధికారులకే అప్పీలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యదర్శి దాసరి రాదయ్య నాయకులు మాల్యాద్రి, రమేష్, నాగరాజు, వెంకీ, శివ, సుబ్బారావు కార్మికులకులున్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు : నెల్లూరు-ముత్తుకూరు రోడ్డు మార్గంలో కప్పలదొరువు వద్ద రవాణా రంగ కార్మికులను దోచుకుంటూ దోపిడీ కేంద్రంగా ఉన్నటువంటి ఏ టి ఎస్ ను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గడ్డం అంకయ్య డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ముత్తుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో కలిసి ఏ టి ఎస్ సెంటర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వచ్చే నెల 7వ తేదీన ఏ టి ఎస్ సెంటర్ వద్ద జరగనున్న 24 గంటల ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు నష్టం కలిగిస్తున్న ఈ సెంటర్ ఎత్తివేసే వరకు భాగుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ షేక్ మస్తాన్ షా, ఆటో యూనియన్ అధ్యక్షులు విజయ కుమార్, వైస్ ప్రెసిడెంట్ బోయిన శ్రీనివాసులు, సిఐటియు నాయకులు నక్క శ్యామ్ ప్రసాద్, పట్టపు జయరామయ్య కార్మికులు పాల్గొన్నారు.



టిపిగూడూరులో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ముత్తుకూరు మండలం, కప్పలదొరువు వద్ద ఏర్పాటు చేసిన ప్రయివేట్ ఏటిఎస్ సెంటర్ ను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు అనుబంధ సంస్థ ఆటో కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సోమవారం మండలంలోని నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ కార్యదర్శి ఆరణి గోపి, సహాయ కార్యదర్శి వెంకట శేషయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో, రవాణా రంగ కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు కలిగించే ముత్తుకూరు మండలం, కప్పలదొరువు వద్ద ఏర్పాటుచేసిన ప్రయివేట్ ఎటిఎస్ సెంటర్ ను రద్దు చేయాలన్నారు. పాత పద్ధతి ప్రకారం ఆర్‌టిఒ కార్యాలయంలోనే, అదీ ప్రభుత్వ ఆధీనంలో ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చే విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈ మేరకు నవంబర్ 7వ తేదీన కప్పల దొరువు వద్ద జరిగే ఎటిఎస్ సెంటర్ వద్ద నిర్వహించనున్న 24 గంటల ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మికులు కామేష్, సుబ్బయ్య, మల్లి, తదితరులు పాల్గొన్నారు.



కొడవలూరులో..

ప్రజాశక్తి-కొడవలూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికుల హక్కులను కాలరాస్తూ ఎటిఎస్ సెంటర్ల ద్వారా ఆటో కార్మికుల బతుకులతో ఆటలాడుతున్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా అన్నారు. ఆయన సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఎటిఎస్ సెంటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎటిఎస్ సెంటర్ల ద్వారా ఆటోలకు ఎఫ్‌సి చేయించుకోవాలంటే ఆటో కార్మికులకు తల ప్రాణం తోకకొస్తుందన్నారు. ఆటోలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్ధరాత్రి అయినా ప్రయాణికులను వ్యాధిగ్రస్తులను ప్రమాదాలకు గురైన వారిని సకాలంలో గమ్యస్థానానికి చేరుస్తారని అలాంటి వారికి నేడు ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని వాటిని ప్రజలే గమనించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సిఐటియు మండల కార్యదర్శి తలారి నరసింహ, సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ మహబూబ్ బాషా, సిఐటియు నాయకులు సురేష్, వెంకయ్య బాలకృష్ణ, నారాయణ పాల్గొన్నారు.



గుడ్లూరులో..

ప్రజాశక్తి-గుడ్లూరు : ఆటో కార్మికులకు నష్టదాయకంగా మారిన ఆటోమేటిక్ సెన్సార్ సిస్టమ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎర్రా ప్రగడ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గుడ్లూరు లోని మండల పరిషత్ కార్యాలయం దగ్గర రెవెన్యూ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా రవాణా ఆటో కార్మికులు దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఒ వై వెంకటేశ్వర రావుకు, డిటి శాంసంగ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ కొట్టే వెంకయ్య, రైతు సంఘం నాయకులు దామ కృష్ణయ్య డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గుత్తి మల్లికార్జున ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చేవూరు సైమన్ డేవిడ్ రాజు కెవి మహేష్, మాధవ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..

ప్రజాశక్తి-వింజమూరు



పరామర్శిస్తున్న ఎంఎల్ఎ సురేష్

కర్నూల్‌లో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటారని ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ తెలిపారు. సోమవారం గొల్లవారిపల్లి గ్రామంలో జరిగిన అంత్యక్రియలలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పాల్గొని మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి దుర్ఘటన ఎవరికి జరగరాదని ఒకే కుటుంబంలో నలుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన విషయమని ఇలాంటి ప్రమాదాలు ఎక్కడ చూడలేదని ఆ దేవుడు కూడా వీరికి న్యాయం చేయలేదన్నారు. అందులో భాగంగానే బాధ్యత కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు అండగా ఉండి ఆసరాగా నిలుస్తానని హామీనిచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా రూ.10 లక్షలు ప్రకటించారని అలాగే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వారి ట్రస్టు తరఫున రూ.5 లక్షలు, తాను కూడా రూ.3 లక్షలు ఇస్తున్నానని స్వర్ణభారత ట్రస్ట్ వెంకయ్య నాయుడు కూడా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. అన్నివిధాలుగా మాలకొండయ్య కుటుంబానికి అండగా ఉండి వారిని ఆదుకుంటామని తెలియజేశారు. అందరూ ఈ కుటుంబానికి తోడుగా ఉండి వారికి అందించాల్సిన సహాయ సహకారాన్ని అన్ని వాళ్ళనే కోరారు. ప్రమాదం జరిగిన రోజు నుండి వరకు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఈ కుటుంబంపైన తీసుకుంటున్న శ్రద్ధను ఇప్పటివరకు తనసొంత ఖర్చులతో కార్యక్రమాలను జరిపించడం అన్నింట్లో తాను ఒక కుటుంబ సభ్యుడిగా అవలంబించిన విధానాన్ని కుటుంబ బంధుమిత్రులే కాకుండా చుట్టూ గ్రామాల వారు ముఖ్యంగా గోలవారిపల్లి చాగలకొండ గ్రామ ప్రజలు ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను అప్రమత్తం చేశాం..

ప్రజాశక్తి-బిట్రగుంట :



మొంథా తుపాను వల్ల ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూసేందుకు సముద్ర తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని తహశీల్దార్ సానా శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జువ్వలదిన్నె, సిఆర్‌పాలెం, ఎస్‌విపాలెం, కొత్త కడపాలెం, ఏనుగుల బావి, సాంబ శివపురం గ్రామాలలోని తుపాన్ షెల్టర్‌లను సోమవారం తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి తనిఖీ చేసి ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని తీర ప్రాంతాలను సందర్శించి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో తుఫాన్ వల్ల ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా చూసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

అర్బన్ పిహెచ్‌సిలో నిరంతర వైద్యసేవలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



తుపాను వర్షాల కారణంగా ప్రజలకు నిరంతరం వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో అర్బన్ పిహెచ్‌సిలో 24 గంటల వైద్యసేవలను అందిస్తున్నట్లు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అస్మా తెలిపారు. మున్సిపల్ పరిధిలోని గర్భిణులు తుపాను తీవ్రత దృష్ట్యా 30వ తేదీ లోపు కాన్పు అయ్యే గర్భిణులను జిల్లా వైద్యశాలకు తరలించాలని ఎఎన్ఎంలకు, ఆశాలకు తగు సూచనలు చేసినట్లు తెలిపారు. అలాగే హైరిస్క్ గర్భిణులకు గృహాలకు వెళ్లి తగు సూచనలు, సలహాలు ఇస్తున్నారన్నారు. వృద్ధులు, చిన్నారులు ఇంటి నుండి బయటకు రావద్దని, కాచి చల్లార్చిననీటిని తాగాలని, తాజాగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇ సుధాకర్, ఎంపిహెచ్ ఎలు రవీంద్రరెడ్డి, పోలిరెడ్డి, రసూల్, ఎంఎల్ హెచ్ పి ప్రతిమ పాల్గొన్నారు.

రైతులకు యూరియా అందజేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట :



బోగోలు మండలంలో యూరయా కార్డు ఉన్న ప్రతి రైతుకు యూరియా బస్తాలను అందిస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారిణి బి.శైలజ పేర్కొన్నారు. బోగోలు మండలం బిట్రగుంట సచివాలయంలో సోమవారం యూరియా కార్డు ఉన్న రైతులకు యూరియా బస్తాలను మండల వ్యవసాయ అధికారిని బి.శైలజ అందజేశారు. మండలంలోని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, పంటలకు సిఫార్సు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో విఎఎ నరేష్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యపై తహశీల్దార్‌తో భేటి



ప్రజాశక్తి-ముత్తుకూరు : మండలంలోని పిడతా పోలూరు పంచాయతీ పరిధి ఆమదాలపాడు రెవెన్యూలోని సీతారెడ్డి తోపు భూ సమస్య పైన మండల వ్యవసాయ కార్మిక సంఘం సోమవారం తహశీల్దార్ స్వప్నతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు సమస్యను తెలియజేశారు. సుమారు 83 ఎకరాల 67 సెంట్లు భూమిని కంప్యూటర్ అడంగల్‌లో లబ్ధిదారుల పేర్లను నమోదు చేసి పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నత స్థాయి అధికారులతో చర్చించి పేదలకు న్యాయం చేస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాధయ్య, ముత్తుకూరు మండలం కార్యదర్శి నక్క శ్యాం ప్రసాద్, రైతు సంఘం మండల కార్యదర్శి బ్రహ్మ దేవి మోహన్ రావు, కార్మిక సంఘం జిల్లా నాయకులు గడ్డం అంకయ్య, మండల కో కన్వీనర్ షేక్ మస్తాన్ షా, కళా రంగంనాయకులు పట్టపు జయరామయ్య, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలో ఏడు చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలు అత్యవసరాలు ఉంటేనే బయటకు రావాలని కోరారు.

నీటి సరఫరా చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 17వ వార్డు బుడమగుంట గిరిజన కాలనీకి మున్సిపల్ నీటి సరఫరా చేయాలని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానికులు ఆర్‌డిఒ కార్యాలయంలో డి.ఎ.ఒ. ఉరూజ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ 17వ వార్డు బుడమ గుంట గిరిజన కాలనీలో సుమారు వంద కుటుంబాల గిరిజనులు నివాసం ఉంటున్నారని తెలిపారు. వీరు నిరుపేదలని, వీరికి ఇప్పటివరకు మున్సిపల్ తాగునీటి సరఫరా లేదన్నారు. గత 10 సంవత్సరాలకు పైబడి నివాసం ఉంటున్నా, మున్సిపల్ అధికారులు తాగునీటి సరఫరా చేయక పోవడం అన్యాయమన్నారు. ట్యాంకర్ ద్వారా తోలుతున్న నీళ్లు, తాగేందుకు ఉపయోగపడవన్నారు. తాగునీటికి గిరిజనులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపల్ నీటి సరఫరా చేయాలని అనేకసార్లు స్థానికులు అధికారులను కోరినప్పటికీ నీటి సరఫరా జరగలేదన్నారు. పది సంవత్సరాల నుండి గిరిజన కాలనీలో నివసించే వారు తాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడుతు న్నారన్నారు. కూలీ పనులు, చేతి వృత్తులు చేసుకొని జీవనం గడుపుతున్న పేదలన్నారు. ఎన్నికల అప్పుడు ఎన్నో హామీలను ఇచ్చి అధికారం లోకి వచ్చిన నాయకులు ప్రజాసమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు గిరిజనులకు మున్సిపల్ తాగునీటిని సరఫరా చేయాలని, లేని పక్షంలో ఆందోళన చేపట్టవలసి వస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.కృష్ణమోహన్, జి.మధు సూదన్ రావు, సిఐటియు పట్టణ అధ్యక్షులు పి.తిరుపాలు, స్థానికులు సి.హెచ్.లక్ష్మయ్య, సి.హెచ్. సుశీల, గిరిజనులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు

కాంట్రాక్టర్‌కు నోటీసులు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎంపిడిఒ బి.శ్రీనివాసులు ఆదేశాల మేరకు హౌసింగ్ కార్పొరేషన్ సూచనలతో మేరకు హౌసింగ్ డిఇ పిరహన్ సిబ్బందితో కాంట్రాక్టర్‌కు నోటీసులను జారీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ తమ్మిశెట్టి వెంకటేష్ కొండాయపాలెం లేఅవుట్‌లో ఇళ్ళు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ విధానాలకు లోబడి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని తీర్మానం చేశారన్నారు. గత కొన్ని రోజులుగా కొండాయపాలెం లేఅవుట్‌లో పనులు పూర్తి స్థాయిలో నిర్మాణాలు ఆపేసి ఉన్నారన్నారు. పలుమార్లు ఏజెన్సీని ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ శాఖ సంప్రదించగా పనులు ప్రారంభించ లేదని, కావున ఈ నోటీసు అందిస్తున్నామని నోటీసు అందిన వారం లోపల సదరు కొండయ్యపాలెం లేఅవుట్‌లో పని ప్రారంభించి స్టేజెస్ అప్డేషన్ చేయించి తీర్మానం చేసుకున్న మేరకు ఇల్లులు పూర్తి చేసి ఇవ్వాలని ఎంపిడిఒ కూడా ఆదేశించారన్నారు. లేక రూ.58,20,000 రికవరీ అమౌంటును చెల్లించాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హౌసింగ్ డిఇ

వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-అల్లూరు

మండల పరిధిలోని ఇందుపూరు గిరిజన కాలనీలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య ఆరోగ్యశాఖ ముందస్తు చర్యల్లో భాగంగా క్లోరిన్ బిల్లలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం వావిళ్ల కల్పన మాట్లాడుతూ తాగే నీటిని క్లోరిన్ చేయడం వల్ల హానికరమైన సూక్ష్మజీవులు నశించి కలరా, నీళ్ల విరేచనాలు, టైఫాయిడ్, కామెర్లు, పోలియో, వంటి అంటు వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని జ్వరం తలనొప్పి టైఫాయిడ్ జ్వరం ఉంటే వెంటనే ఆశావర్కర్ గాని నేరుగా సబ్ సెంటర్ రావాలని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, పిఎసిఎస్ చైర్మన్ ఎందేటి హరికృష్ణ, ఆశావర్కర్ చింతల సుభాషిణి, వెల్ఫేర్ కావలి చిరంజీవి, కాలనీవాసులు పాల్గొన్నారు.



క్లోరిన్ బిళ్లలు అందజేస్తున్న దృశ్యం



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

ఈతకెళ్లి బాలుడు మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు

ఈతకు వెళ్లిన బాలుడు నీట మునిగి మృతి చెందాడు. మండలం రామానాయుడుపల్లి గ్రామంలో సోమవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కోనంకి రామ్ చరణ్ (13)ఆత్మకూరులో 8వ తరగతి చదువుతున్నాడు. తుఫాన్ ప్రభావంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో గ్రామ సమీపంలో ఉన్న బొగ్గేరులో ఈతకు వెళ్లగా ఈత రాకపోవడంతో నీట మునిగి మృతి చెందాడు. ఎంతసేపటికి బాలుడు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు బొగ్గేరు వైపు వెళ్లి గాలించగా నీటిపై తేలాడుతూ కనిపించగా నీటిలోనుండి బయటకు తీశారు. బాలుడు మృతితో తల్లిదండ్రులు రోదిస్తున్నారు. దాంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న ఆత్మకూరు సిఐ గంగాధర్ రావు, ఎస్ఐ శ్రీనివాస్ రావు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. మైనర్ వివాహాలు చట్టరీత్యా నేరం అని, మైనర్ వివాహాలు వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని, కుటుంబాలో అవగాహనా లోపాలు సంభవిస్తాయని, ప్రభుత్వం వారు నిర్ధేశించిన కనిష్ట వివాహ వయస్సు 18 సంవత్సరాలు అని, బడి ఈడు పిల్లలు బడిలో వుండాలని, బాల కార్మిక చట్టాలు అనే అంశాలపై కావలి మండల న్యాయసేవాధికారిక సంస్థ చైర్మన్ ఎ.గీతావాణి ఆదేశాల మేరకు కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబెర్, న్యాయవాది ఐ.సాయిప్రసాద్, లోక్‌అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి అవగాహన కల్పించారు. కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంను ఏర్పాటు చేయాలని తెలిపారు.

అధికారులతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి-కావలి : కావలి రెవెన్యూ డివిషనల్ అధికారి ఎం.సన్నీ వంశీకృష్ణ ఆధ్వర్యంలో "మొంథా తుపాన్ సిద్ధత" పై సమీక్ష సమావేశాన్ని సోమవారం ఉదయం ఆర్‌డిఒ కార్యాలయంలో మీటింగ్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో తుపాను సిద్ధత చర్యలు, ముందస్తు ఏర్పాట్లు, శాఖల మధ్య సమన్వయంపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. డివిజన్ స్థాయి అధికారులు హాజరై, తమ శాఖల తుపాను సిద్ధతపై వివరాలు అందజేశారు. ఆర్‌డిఒ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, సమయానుసార సమాచార వ్యవస్థలు, ఫీల్డ్ పర్యవేక్షణ అత్యవసర చర్యలు సకాలంలో చేపట్టాలని సూచించారు.

ప్రతిరైతుకూ యూరియా అందజేస్తాం

ప్రజాశక్తి-జలదంకి



ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సహకారంతో మండలంలోని రైతులందరికీ యూరియా అందజేస్తామని జలదంకి పిఎసిఎస్ చైర్మన్ కరియావుల అప్పలనాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రమైన జలదంకి వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం డీలర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ మండలంలోని రైతాంగానికి అవసరమైన మేర ఎరువులు తీసుకువచ్చి ప్రతిఒక్క రైతుకు అందజేస్తామన్నారు. ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సూచనల మేరకు మండల పరిధిలోని రైతాంగానికి అవసరమైన యూరియాకు సంబంధించిన నివేదికలను వ్యవసాయ అధికారిని శ్రీవాణి, సిబ్బందితో కలిసి తయారు చేయడం జరిగిందన్నారు. ఈ నివేదికలను వింజమూరు ఎడిఎ శేషగిరిబాబు ద్వారా జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ముచ్చాల మధుసూదన్ రెడ్డి, జానీ భాషా, టిడిపి మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి, నాయకులు జాజుల శివరామయ్య, మందపల్లి మదన్, ఉన్నాం రవీంద్రబాబు, గంట అశోక్, కూరపాటి మాలకొండ రెడ్డి, జనసేన నాయకులు నిమ్మనపల్లి రామ్ చైతన్య, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం చేస్తున్న దృశ్యం

స్నేహితుడి కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తమతో పాటు విద్యాభ్యాసం చేసిన తోటి స్నేహితుడు మృతి చెందడంతో ఆ బాల్యమిత్రులు మృతి చెందిన మిత్రుని కుటుంబాన్ని ఆదుకున్నారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన సిర్రా నారాయణ చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్నారు. ఇటీవల అనారోగ్యంతో ఆయన మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఆత్మకూరు వెస్ట్ ఉన్నత పాఠశాలలో 1992-93లో 10వ తరగతి చదివిన బాల్యమిత్రులు అతని కుటుంబాన్ని పరామర్శించి రూ.40వేల ఆర్థిక సహాయం అందజేశారు. మిత్రుని కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు.

విద్యుత్ సిబ్బంది నిరంతర కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గత 10 రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు విద్యుత్ తీగలను సరిచేస్తూ నిరంతరం కృషి చేస్తున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో గత 10 రోజులుగా విద్యుత్ శాఖ గ్రామీణ ప్రాంతంలో, పట్టణ పరిధిలో వర్షపు నీటిలో తడుస్తూ విద్యుత్ సమస్యలను సరిచేస్తూ ప్రజలకు నిరంతరం విద్యుత్ అందించేలా కృషి చేస్తున్నారు. విద్యుత్ సిబ్బంది అందిస్తున్న సేవలకు ప్రజలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

పాఠశాలలకు రూటర్స్ పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి



ప్రభుత్వ పాఠశాలలకు మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పాఠశాలల ఉపాధ్యాయులకు రూటర్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఏ పాఠశాలలో అయితే స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌పి ప్యానెల్స్ ఉన్నాయో ఆయా పాఠశాలలకు ఈ రూటర్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. పాఠశాలల ఉపాధ్యాయులు కె చంద్రశేఖర్ రెడ్డి, ఎం.ఫణి రాజ్, పిఎండి రఫీ, పాల్గొన్నారు.

ఘనంగా మహాకుంభాభిషేక మహోత్సవం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : పోట్లపూడి గ్రామంలోని శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మహాకుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ మహోత్సవాలకు వైసీపీ నాయకులు, విజయ డెయిరీ రాష్ట్ర మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, ప్రసూనా దంపతులు హాజరయ్యారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : తమ స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై అధికారుల చర్యలు తీసుకోవాలని, తోటపల్లి గూడూరు మండలం, కోడూరు పంచాయతీ గ్రామ బాధితులు యాట శ్రీనివాసులు, హైమావతిలు కోరారు. జర్నలిస్ట్ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జరిగిన సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.